# FORUM FOR GOOD GOVERNANCE

REGISTRATION NO. 653/2009

President :
**M. Padmanabha Reddy** I.F.S.(R)

Vice President :
**S. Gopal Reddy** I.P.S.(R)

Secretary :
**Soma Srinivas Reddy** B.E
Founder: M/s. SSREC

Joint Secretary :
**P. Bhaskar Reddy**
Managing Partner
PBR Select / Social Activist

Treasurer :
**N. Sridevi**
Advocate

Executive Committee :

**P.K. Jha** I.F.S.(R)

**T. Vivek**
Former Member, TGPSC

**Capt. M. Suresh Reddy** B.E
(Retd. IAF)

**V. Arvind Reddy**
All India Sarva Seva Sangh
President

**M. Venkata Rao** C.T.O.(R)

**C. Vishnuvardhan Reddy**
Organic Farmer / Builder

**M. Nikhil Reddy** M.B.A.(F)
Industrialist

L. No. FGG/CM/REP/ 123/2024

హైదరాబాదు
10-9-2024

గౌ// ముఖ్యమంత్రి గారు
తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాదు

అయ్యా !

తెలంగాణ రాష్ట్రానికి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీని మంజూరు చేయించి దానిని ప్రారంభించడాన్ని ఫోరం పర్ గుడ్ గవర్నెన్స్ స్వాగతిస్తుంది. ఈ విషయంలో గౌ// ముఖ్యమంత్రిగారు తీసుకున్న చర్యలను అభినందిస్తున్నాము. ఈ సందర్భంలో గౌ// ముఖ్యమంత్రిగారు స్వయం సహాయక బృందాల, మహిళలకు సాలీన ఒక కోటి ముప్పది లక్షల మంచి నాణ్యమైన చీరలు ఉచితంగా పంచుతామని చెప్పడం జరిగింది. దీనిపై ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కొన్ని సూచనలు చేస్తుంది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత విద్య, వైద్యం వంటి వాటిని పెద్దగా పట్టించుకోలేదు. దానితో పేదలకు ఉచిత విద్య మరియు వైద్యం అందుబాటులో లేకుండా పోయినాయి. రాష్ట్రంలో వేల సంఖ్యలో బడులు , మరుగుదొడ్లు, మంచినీరు వంటి సౌకర్యాలు లేక శిధిలావస్థలో ఉన్నాయి. ఇక సాంఘీక సంక్షేమ హాస్టళ్ళ పరిస్థితి మరీ అధ్వాన్నంగా తయరైంది. గ్రామీణ మరియు మారుమూల ప్రాంతాల పిల్లలు మంచి విద్యకు నోచుకోలేకపోతున్నారు.

Contd.......2

H. No. 6-1-69, Flat No.204, G.K.R. Mansion, Lakdikapool, Saifabad, Hyderabad – 500004, TS, India
Phone: 040-23230334, E-mail: ffggapindia@gmail.com, Website: www.fggindia.org

ఇక ఆరోగ్యము విషయానికి వస్తే ప్రభుత్వ ఆసుపత్రులలో ముఖ్యంగా గొప్పగా చెప్పుకునే గాంధీ మరియు ఉస్మానియా వంటి దవాఖానాలలో మందులు ఉండవు. రోగులు మందులకై పెద్ద మొత్తంలో డబ్బు ఖర్చు చేయవలసిన పరిస్థితి. ఈ విధంగా గత పది సంవత్సరాలలో పేదలకు ఉచిత తాయిలాలు పంచిపెట్టడంలో చూపించిన శ్రద్ధ వారికి ఉచిత విద్య మరియు వైద్యం అందించడంలో చూపించడం లేదు.

ఈ మధ్య కురిసిన వానలలో చాలా ప్రాంతాలలో రోడ్లు చెడిపోయినాయి. అలాగే పంట నష్టము కూడ జరిగింది. వీటన్నింటికి పెద్ద ఎత్తున నిధులు కేటాయింపు జరపవలసిన అవసరముంది. ఇట్టి పరిస్థితులలో కోటి ముప్పది లక్షల నాణ్యమైన చీరలు ఉచితంగా పంపిణీ చేయడమంటే ప్రజాధనన్ని వృధా చేయడమే. కావున చీరల పంపిణీ కార్యక్రమాన్ని పునఃపరిశీలించవలసినదిగా కోరుతున్నాము. ప్రస్తుత సంవత్సరం బడ్జెట్‌లో విద్య, వైద్యం, మౌలికరంగాల కొరకు తగిన కేటాయింపులు జరుగలేదు. వాటికి అధిక నిధులు ఇవ్వాల్సిన అవసరముంది. చీరల పంపకం కొరకు గతంలో సాలీన రూ// 350 కోట్లు ఖర్చు చేసినారు. మొత్తము డబ్బు వృధా అయింది. ఇప్పుడు ఇంకా నాణ్యమైన చీరలు అంటే సాలీన వేయి కోట్ల రూపాయల వరకు ఖర్చు అవుతుంది. గత అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని మళ్ళీ అదే తప్పు చేయడం సరియైన పద్ధతి కాదు.

శాంతి భద్రతలు, నాణ్యమైన విద్య మరియు ఆరోగ్యము, మౌలికరంగాల అభివృద్ధి వంటి కార్యక్రమాలతో ప్రజలు ముఖ్యంగా పేదల జీవన ప్రమాణ పెంపుకై ప్రజలు ప్రభుత్వాలను ఎన్నుకుంటారు. కాని కళ్యాణ లక్ష్మి, చీరల పంపిణీ, దసరా , రంజాన్, క్రిస్టమస్ వంటి పండుగల విందులకు పెద్ద ఎత్తున ప్రజాధనాన్ని వృధా చేయుటకు కాదు చీరల పంపకం కార్యక్రమాన్ని పునఃపరిశీలించాలని, అలాగే పేదలకు దీర్ఘకాలిక అభివృద్ధి కొరకై విద్య మరియు వైద్యం కొరకు అధికంగా నిధులు కేటాయించాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ గౌ// ముఖ్యమంత్రి గారిని కోరుతుంది.

భవదీయుడు

**యం. పద్మనాభరెడ్డి**
అధ్యక్షులు
ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్



# మహిళా సంఘాలకు చీరలపై పునరాలోచించండి

- సీఎంకు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, వెలుగు:** మహిళా సంఘాలకు ఏటా రెండు చీరలు ఇస్తామన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రకటనపై పునరాలోచించాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షుడు పద్మనాభరెడ్డి అన్నారు. 63 లక్షల మంది మహిళా సంఘాల సభ్యులకు ఏటా రెండు చీరలంటే భారీగా ఖర్చవుతుందన్నారు. ఈ మేరకు మంగళవారం సీఎం రేవంత్ రెడ్డికి పద్మనాభ రెడ్డి లేఖ రాశారు. రాష్ట్రానికి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ (ఐఐహెచ్ టీ)ని మంజూరు చేయించి ప్రారంభించడం అభినందనీయమని ఆయన కొనియాడారు. గత పదేండ్లలో విద్య, వైద్యాన్ని గత బీఆర్ఎస్ సర్కారు నిర్లక్ష్యం చేసిందని, వైద్యం అందక పబ్లిక్ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అలాగే ప్రభుత్వ స్కూళ్లలో కనీస వసతులు కూడా లేవని, చాలా బడులు శిథిలావస్థలో ఉన్నాయని వెల్లడించారు. గాంధీ, ఉస్మానియా, నిమ్స్ లో బెడ్లు, వైద్య సిబ్బంది లేక దూర ప్రాంతాల నుంచి వస్తున్న పేషెంట్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.

ఈనాడు
epaper.eenadu.net

# ఉచిత చీరల పంపిణీ కార్యక్రమాన్ని పునఃపరిశీలించండి

## సీఎంకు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

హైదరాబాద్, న్యూస్‌టుడే: స్వయం సహాయక బృందాలు, మహిళలకు సాలీన కోటి ముప్పై లక్షల మందికి ఉచితంగా చీరల పంపిణీ కార్యక్రమాన్ని పునః పరిశీలించాలని సీఎం రేవంత్‌రెడ్డిని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కోరింది. కల్యాణలక్ష్మి, చీరల పంపిణీ, దసరా, రంజాన్, క్రిస్మస్ వంటి పండుగల విందులకు పెద్ద ఎత్తున ప్రజాధనాన్ని వృథా చేయడం సరికాదని పేర్కొంది. ఈ మేరకు ఫోరం అధ్యక్షుడు యం.పద్మనాభరెడ్డి మంగళవారం సీఎంకు లేఖ రాశారు. ఇటీవల కురిసిన వానలు, వరదలకు పంట, ప్రాణ, ఆస్తి నష్టం జరగడంతో వాటికి నిధులు ఇవ్వాల్సిన అవసరం ఉందని పేదల దీర్ఘకాలిక అభివృద్ధి కోసం అధిక నిధులు కేటాయించాలని లేఖలో పద్మనాభరెడ్డి సీఎంను కోరారు.

Date : 11/09/2024 EditionName : GREATER HYDERABAD PageNo :